# ఎంజీఐటీలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

**నార్సింగ్, జనవరి24(ఆంధ్రజ్యోతి):** గండిపేటలోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ పాఠశాల వారు  ఎన్ఎస్ఎస్ సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి విద్యార్థులలో మంచి స్పందన వచ్చిందని, వంద మంది రక్తదానం చేయడం గొప్ప విషయమని అన్నారు.  జూబ్లీహిల్స్ లయన్స్‌క్లబ్ వారితో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ రవీచంద్రన్ ఇతర  ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంజీఐటీలో రక్తదాన శిబిరం



శిబిరంలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

నార్సింగి, న్యూస్‌టుడే: గండిపేట మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ) ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రుధిర బ్లడ్‌బ్యాంక్, లయన్స్‌క్లబ్ ఆఫ్ జుబ్లీహిల్స్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జయశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో ఉన్నతమైందన్నారు. మీరు చేసిన రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందన్నారు. రక్తదానం ఒక చక్కని సేవా కార్యక్రమమని, ప్రతి ఒక్కరు ఆచరించడానికి ప్రయత్నించాలన్నారు. ఈ శిబిరంలో వంద మంది విద్యార్థులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు విజయలక్ష్మి, రమాదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొ. రవిచందర్ మారోజు తదితరులు పాల్గొన్నారు.